# ప్రేమ

శ్రీమతి యు. సత్యబాలసుశీలా దేవిగారు

లేమావిగున్నమీద కోయిల కుహూకుహూధ్వనితో పర్వతపుచరియలు ప్రతిధ్వనిస్తున్నవి. ఆపక్షి గద్యాల్లితనం తిలకిస్తూ ఆమె అక్కడేకూర్చున్నది. ఎంతసేపటినుండి నిలుచున్నాడో అతడక్కడ? పికధ్వనికి మారుపలికేనెపంతో తెలీ జేసుకున్నాడు. కరుణాపూరితార్ద్రదృష్టితో ఆమె తిరిగిచూసింది. అతడామె హస్తాబ్జము గ్రహించి నిశ్శబ్దంగా ప్రక్కనకూర్చున్నాడు.

"ఏల నీకీహృదయవేదన?"

కనులతోనే ప్రశ్నించిందామె. ఆనిర్మలహృదయంలో కలతలేదు- ఆనిశ్చల దృష్టిలో వెలితిలేదు.

"యువతీ! నీప్రేమభిక్షకొరకీయాచకుడు వ్యథితహృదయంతో కలవరపోతున్నాడు. ఏల నీకు నిర్దయ.?"

అతనికంఠంరుద్ధమైంది-చూపులు జాలివహించినవి. ఆమెకనుల్లో ఆలోచన ప్రవహించింది-ఆగులాబీపెదవులు చలించిపోయినవి. "ఏటికీతొందర?" హృదయవాణి ఆమెను ప్రశ్నించింది. ఏదో ఒకానొక అనిర్వాచ్యప్రవాహ మాఅమాయక హృదయాన్ని ఊపిరాడకుండాముంచేసింది-ప్రక్కకుతిరిగి, కలస్వనంతో గంభీరంగా ప్రవహిస్తోన్న సేలయేటిని ఆత్రంతో చూస్తున్నది. మందగమనంలో విసుగులోచి నట్టుగా గాలితెరవిసురుగావిసిరింది.ఆమె చీరచెరగు భుజమూలంనుండి తొలగింది.

"ఆగాయపుమచ్చ అదే!" అతని కనులముందు చీకటితెర పడిపోయింది. ఆహృదయమొక్కనిస్వరపాటుతో మారిపోయింది.ఆగాలితెరలో అతనికో ప్రశ్న- "మోహమెంత గ్రుడ్డిది?". "సోదరీ! సుజా?"...మరిమాటరాలేదు. తేలిపోయిన చూపుల్తో దీనంగాసుజాతను చూస్తున్నాడు.

సుజాత నివ్వెరపోయింది. మార్గమధ్యమున చోరగ్రస్తులై పదేళ్లనాడు విడిపోయిన ఆసంగతి ఇరువురిమధ్య మెరుపువలెకనబడిపోయింది-"సుధీ! దాదా!" సుజాతబాహువల్లరి సుధీరుని కంఠాన్ని పెనవేసుకుంది.

ప్రకృతి ప్రేమతరంగితమైపోయింది! మావిపూద యాశీర్వదించి కుసుమాక్షతలు జల్లింది! చెట్టుకొమ్మల్లోంచి చంద్రిక కలకలానవ్వింది. అనిశ్శబ్దతను చీల్చుకుంటూ ప్రవహిస్తోన్న యేటిరొదలో ప్రకృతిమాత పవిత్రప్రేమగానం చేసింది.జాజిపొదలమీదుగావచ్చిన గంధవహుడాసోదరీసోదరులకు శుభాశీస్సుల నొసగి లాలించేడు.